మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం | 31 | జులై | 2023 | పేజీలు : 6

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**తిరుమలగిరి జూలై 30 మనం న్యూస్:** లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్‌హాలులో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మి నర్సింహారావు కిరణ్, పద్మారెడ్డి, లక్ష్మయ్య, సురేష్ యాదవ్‌ల సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు, విజయ్, కిరణ్, ఇమ్మడి సోమనర్సయ్య, నర్వోత్తమ్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, కష్ణమాచారి, రామంచర్‌గౌడ్, శ్రీనివాస్, నర్సయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమేష్, రమేష్, అనిల్‌కూమార్, గిరికూమార్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి సమాజానికి మంచి పేరుతేవాలి: మంత్రి

**సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్:** విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి కనిపెంచిన తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన పద్మశాలి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడకుండా ఏదిరాదు, వచ్చిన ఎక్కువకాలం నిలబడదన్నారు. వచ్చే ప్రతి ఆటంకాలను ఎదుర్కొని పట్టుదలతో విజయాన్ని సాధించాలని పేర్కొన్నారు. అందుకు ఉదాహరణ ఆసు యంత్రాన్ని తయారు చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. చింతకింది మల్లేశం ఉదాహరణ అని, తన తల్లి పడుతున్న కష్టాన్ని చూడలేక అడ్డంకులను ఎదురొడ్డి ఆసుయంత్రాన్ని తయారు చేసి ఎంతో మంది తల్లుల కష్టాలను తీర్చాడని పేర్కొన్నారు. మల్లేశం ఎంతోమందికి ఆదర్శమన్నారు. అనంత రం వివిధ రంగాలలో ప్రతిభచాటిన పద్మశాలి ప్రతిభావంతులను సన్మానించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గ్రీన్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం పిరమిడ్ స్పిరిట్యూవల్ ట్రస్ట్ హైదారాబాద్, తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో మెగా మహాకరుణ సద్భావన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా అంజనపూరి కాలనీలో నూతన బాలుమ్యాన్, గోయల్ అపారల్స్, బట్టల దుకాణాలను ప్రారంభించారు. జివివి ఫంక్షన్‌హాలులో ఆర్టీసి ఉద్యోగి, టిఎంయూ సీనియర్ నాయకుడు శ్రీ బెల్లి నరసయ్య





పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ గండూరి పావని బిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాశ్, గండూరి కృపాకర్, ఉప్పల ఆనంద్, పెండెం పాండు, గూడా వెంకటేశ్వర్లు, పెండెం కృష్ణమోహన్, కిరణ్‌కూమార్, సుదర్శన్, గోయల్ అపారల్స్, పట్టెటి వినోద్‌కూమార్, కొప్పుల నరసింహారెడ్డి, గడ్డం లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయండి**

రెగ్యూలర్ ఉద్యోగులకు సమానంగా ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ హోం గార్డులను రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతు ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హోం గార్డులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ...... రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ సమావేశంలో హోంగార్డుల ఉద్యోగాలను రెగ్యులైజ్ చేస్తామని, నెలవారి జీతాన్ని పెంచుతామని చెప్పారన్నారు. ఈ విషయమై మరోక సారి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కొరుతూ మంత్రిని కలిసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు లింగానాయక్, మల్లారెడ్డి, యాదగిరి, రఘు వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, కి షోర్, రమణ, భాగ్యమ్మ, జయమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నూతన ఆర్‌డిఓ



**సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్:** సూర్యాపేట నూతన ఆర్‌డిఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీరబ్రహ్మాచారి ఆదివారం రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని మర్యాధపూర్వకంగా కలిశారు.

## చెస్‌తో ఏకాగ్రత పెరుగుతుంది

- క్రీడలను ప్రోత్సహిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి
- జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్
- ముగిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్

**సూర్యాపేట, జూలై30(మనం న్యూస్):** క్రీడలను విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ప్రోత్సహించడం అభినందనీయమని ఇటీవల పట్టణంలో నిర్వహించిన జిజేఆర్ కప్ క్రీడా పోటీలు పండుగ వాతావరణంను తలపించాయని క్రమం తప్పకుండా చెస్ సాధన చేస్తే మేధాశక్తి పెంపొందడంతో పాటు ఏకగ్రాత పెరుగుతుందని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణ అండ్ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్‌ను నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి చెస్ క్రీడలను ఆలవాటు చేసుకోవడం వల్ల క్రమశిక్షణ ఏకాగ్రత ఆలవడుతుందన్నారు. అండర్ -11 గర్ల్స్ విభాగంలో చె. చిద్విలాషిని, సీహెచ్ తపస్విని, అండన్-19 విభాగంలో సీహెచ్ దివ్య, భవాని, ఎస్. వర్షిని ఎపికైనట్లు చెప్పారు. అండర్ -11 బాలుర విభాగంలో ఎండి అబీద్, వై. రక్షితచారి, కృష్ణ సుహాస్, ఎండి ఈజ్ అహ్మద్, అండర్-19 విభాగంలో ఆర్. కార్తీక్, ఎం. దీక్షిత్, పి. జయకృష్ణ, షేక్ రిజ్వాన్ ఎంపికైనట్లు తెలిపారు. అండర్-19 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 9 నుంచి 13వరకు హైదరాబాద్‌లో జరిగే పోటీలలో అండ ర్-11 విభాగంలో ఎంపికైన వారు సెప్టెంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన నున్నట్లు తెలిపారు. ఆనంతరం విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. సతీష్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్, సంయుక్త కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి మురళీ, ఈసీ మెంబర్స్ వరప్రసాద్, జానయ్య, సాలయ్య, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



2లో...

# గౌడ కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తాం : సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల, జులై 30(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలోని కంఠమహేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం రోజున చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గం సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కుటుంబాల సంక్షేమానికి ఎల్ల వేళల కృషి చేస్తామన్నారు. రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.. చిట్యాల లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటుకు రూ.యాభై వేయిలు విరాళం ఇచ్చినారు.. దానితో పాటు దేవాలయ ప్రాంగణం లో రేకుల షెడ్డు నిర్మాణానికి రూ లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు.. ధర్మ బిక్షం విగ్రహానికి మరగౌని ఆంజనేయులు బ్రదర్స్, మారగౌని శ్రావణ్ రూ. యాభై వేయ్యిలు విరాళం ఇచ్చినారు.. ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.25 వెయ్యిలు విరాళం ఇచ్చినారు. అనంతరం పాత చిట్యాల పట్టణ గౌడ సంఘం కార్యవర్గాన్ని మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ రద్దు చేశారు. అడాహక్ కార్యవర్గన్ని సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు. సభ్యులుగా మారగౌని ఆంజనేయులు గౌడ్, రెగులగడ్డ నర్సింహ గౌడ్, పెద్దగొని మల్లయ్య గౌడ్, మేకల శివ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పల్లె శ్రీదర్ గౌడ్, కూనురూ అంజయ్య గౌడ్, కూనూరు బిక్షం గౌడ్, మేకల అంజన్ కుమార్ గౌడ్, పబ్బతి సత్యనారాయణ గౌడ్, మేకల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## రేవంత్ రెడ్డిని కలిసిన నల్గొండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి



**నల్గొండ– జులై 30 (మనం ప్రతినిధి ) :** టీపీసీసీ అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసిన నల్లగొండ డీసీసీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి రానున్న ఎన్నికలకు పూర్తి గా సన్నద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా ఉన్నదని, అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని పీసీసీ అధ్యక్షునికి తెలిపారు. నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను ఐకమత్యంగా పనిచేయడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు. న్యాయవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని అధికార ప్రతినిధి నరేష్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిని కోరారు.

## గుడిపల్లిని మండలం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రము



**పెద్ద అడిశర్లపల్లి జూలై 30 (మనంన్యూస్) :** "నూతనమండలం"ఏర్పాటు చేయాలని కోరుతూ దేవరకొండలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు డా ప్రవీణ్ కుమార్ కి గుడిపల్లి మండలం"ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళవలసిందిగా కోరుతూ"వినతిపత్రం"అందజేశారు. మేమిచ్చిన వినతిపత్రాన్ని పూర్తిగా చదివిన ప్రవీణ్ కుమార్ గారు..కచ్చితంగా "గుడిపల్లి మండలం"విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి,మండలం ఏర్పాటయ్యే విధంగా చూస్తానని హమీఇచ్చుడాన్నరు. వినతిపత్రం అందించిన వారు. భూతం సైదులు, సూరబోయిన రాము,యర్ర ఉదయ్,యర్ర కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**నల్గొండ– జులై 30 (మనం ప్రతినిధి) :** నల్గొండ : తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. నల్లగొండ పట్టణంలోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న గడ్డం శివకుమార్ ఆర్థిక ఇబ్బందులతో 3 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు మరియు వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.15000/-(పది హేను వేల రూపాయలను) ట్రస్ట్ ద్వారా అందజేశారు. గుత్తా అమిత్ రెడ్డి తరపున బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నేతలు అయితగాని స్వామి గౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు ,కంచర కుంట్ల గోపాల్ రెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా రాజవర్ధన్ రెడ్డి



**వలిగొండ, జూలై 30 (మనం న్యూస్):** వలిగొండ – రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డిని నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమంలో రాజవర్ధన్ రెడ్డి అలుపెరుగని క్రియాశీల భూమిక పోషించారని,ఆయన సేవలను గుర్తించి ఛైర్మెన్ గా ఎంపిక చేశారని, అతిత్వరలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా ఆదివారం రాజవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకటరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, మాద శంకర్ గౌడ్, గుర్రం లక్ష్మారెడ్డి, మల్లం శ్రీనివాస్, మద్దెల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా యు.పి.ఐ సేవలు( ఫోన్ పే గూగుల్ పే) లాంఛనంగా ప్రారంభించిన గొంగడి మహేందర్ రెడ్డి



**నల్గొండ – జులై 30( మనం ప్రతినిధి) :** జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా యు.పి.ఐ సేవలు( ఫోన్ పే, గూగుల్ పేపేటియం)ఆన్లైన్ ట్రాన్సన్స్ కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, ఎన్ డి సి సి బి చైర్మన్ గొంగడి మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో యూపీఐ సేవల కార్యక్రమాలను పాలకవర్గం, వివిధ బ్రాంచి మేనేజర్లల తో కలిసి లాంఛనంగా ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ31 బ్రాంచీలలో 2 లక్షల76 వేల ఖాతాదారులు ఉన్నారని అందులో 1లక్ష60 వేల మంది ఖాతాలు కొనసాగుతున్నాయని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్లు ఖాతాదారులకు యుపిఐ సేవలపై అవగాహన కల్పించి ఆన్లైన్ కార్యక్రమాలు ఉపయోగించే విధంగా వారికి దోహదపడాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు సేవింగ్ అకౌంట్స్,కరెంట్ అకౌంట్స్ ఖాతాలు తెరిచే విధంగా బ్యాంక్ సిబ్బంది అవగాహన కల్పించి నూతన ఎకౌంట్లు తీయాలని పేర్కొన్నారు. కమర్షియల్ బ్యాంకుల ధీటుగా సహకార బ్యాంకులు ఖాతాదారులకు సేవలందిస్తున్నారని తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 106 సంవత్సరాల చరిత్రలో ఆన్లైన్ ట్రాన్సస్ కార్యక్రమం ముఖ్య ఘటమని అన్నారు. ఖాతాదారులు సంబంధిత బ్రాంచీలకు వెళ్లి రిక్వెస్ట్ లెటర్ ద్వారా యూపీఐ సేవలు సద్విని చేసుకోవాలన్నారు. బ్రాంచ్ మేనేజర్లు సిబ్బంది యూపీఐ సేవా కార్యక్రమాలు రోజువారిగా నమోదు చేయాలని అత్యధికంగా ఖాతాదారులకు యూపీఐ సేవలు ఉపయోగించే విధంగా కృషి చేసిన వారికి ప్రమోషన్లకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. గతంలో 9 వందల కోట తో ఉన్న బ్రాంచీలు నేడు పాలకవర్గం, సిబ్బంది కృషితో 2వేల 3 వందల కోట్ల వరకు పురో అభివృద్ధి చెందాయని అన్నారు. బ్యాంకు ఎన్ పి ఏ 2.03 ప్రకారం ముందుకు పోతుందని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మనం మోత్కూర్ :**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–03 ఎస్–ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక ఎల్ ఎన్ గార్డెన్ లో నిర్వహించారు. 21 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆనాటి స్నేహితులంతా ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కారణాలతో చనిపోయిన తోటి విద్యార్థులు ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



**నల్గొండ– జూలై 30 (మనం న్యూస్ )** నల్గొండ లో ఆగస్టు 6 న నిర్వహించే బీసీ సింహ గర్జన సభను విజయవంతం చేయాలనీ హైదరాబాద్ లో ని అభినందన గ్రాండ్ హొటల్ లో బీసీ కులాలత ఆర్ కృష్ణయ్య సమావేశం ఏర్పాటు చేసి చట్ట సభలో బీసీ లకు 50% రిజర్వేషన్ కల్పించాలని వర్షాకాల సమావేశం లో పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని అన్ని రాజకీయ పార్టీలు 50% సీట్లు బీసీ లకు కేటాయించాలని కేంద్రం లో బిసిలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనీ అనే డిమాండ్ లతో నల్గొండ లో బీసీ సింహ గర్జన సభ విజయవంతం చేయాలనీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ శాలువ కప్పి ఆర్ కృష్ణయ్యను సన్మానం చేశారు ఇ కార్యక్రమం లో దుడుకు లక్ష్మి నారాయణ గుండు వెంకటేశ్వర్లు మామిడి పద్మ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఎంపీపీ సుధాకర్ గౌడ్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం

**బీబీనగర్: జులై30, (మనం న్యూస్) :**

మండలం లోని రాయ ంరావుపేట గ్రామానికి చెందిన పాండాల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆదివారం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం రాజయ్య కుటుంబానికి తన వంతు సహాయంగా రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర సంతోషారమేష్, ఉప సర్పంచ్ నాశబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎరుకల సత్యనారాయణ గౌడ్, ఎరుకల దర్శన్ గౌడ్, బండ అశోక్, కోట్ల పెంటేష్ గౌడ్, మాజీ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాండాల సురేష్ గౌడ్, జెట్టోజి నాగరాజు చారి, కుక్కుట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెన్‌పహాడ్, జూలై30(మనం న్యూస్)ః** పెన్‌పహాడ్ మండల పరిధిలో ఆదివారం పొట్లపహాడ్ గ్రామంలో బాబాసాహేబ్ అంబేద్కర్ ముఖంపై మసిపూసి అవమానపరిచిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని మాల మహానాడు (ఐక్యవేధిక) పిపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటి సమత సైనిక్ దళ్ సూర్యాపేట శాఖ మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇకపై ఎక్కడ అంబేద్కర్ విగ్రహాలను అవమానపరిచిన హేళన చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని ఇక ముందు ఎక్కడ ఇలాంటి చర్యలు జరకుండా చూడాలని కోరారు. పొట్లపహాడ్ గ్రామంలో అంబేద్కర్ ముఖంపై మసిపూసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ భీంసేన రాష్ట్ర అధ్యక్షులు యర్రమల్ల రాములు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అశోక రవి, ప్రధాన కార్యదర్శి కట్ల మురళి, మండల మాలమహనాడు అధ్యక్షుడు తుమ్మకొమ్ము విజయ్, పిపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటి జిల్లా అధ్యక్షుడు జలగం కరుణాకర్, కంచి విజయ్, సమత, సైనిక్ దళా జిల్లా అధ్యక్షుడు చెవుల నాగరాజు, సరిత, సర్పంచ్ రామినేని పుష్పవతి, కృష్ణయ్య, పుట్టల శ్రావణ్, హిమకర్, నగేష్, సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారించాలి



**నడిగూడెం, జూలై30(మనం న్యూస్)ః** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దనియాకుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలో 50వేల మంది కార్మికుల పనిచేస్తున్నారు. వేతనాలు పెంచి క్రమబద్దీకరించాలని జేఏసీ ఆధ్వర్యంలో 2023 జూలై6 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తన మొండి వైఖరి విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరపాలి పంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబాబు అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, ఉపాధ్యక్షుడు పరుశరాములు, తిరుపతయ్య, లక్ష్మినారాయణ, నాగరాజు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి భాద్యత



**నడిగుడెం జూలై 30 మనం న్యూస్ః** మొక్కలను పెంచడం ప్రజలందరి భాద్యతని స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో హరితహరంలో భాగంగా మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భావి తరాలకు ప్రకృతి వనరులను అందించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్కె నసీమా, రాజు, గంగరాజు, వెంకన్న, కలిల్, జలిల్, ఉపేందర్, వీరబాబు, ఉదయ్, శ్రీను, కార్యదర్శి రాము, ఎఫ్ఎ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి సంఘ సమావేశం



**నడిగుడెం జూలై 30 మనం న్యూస్ః** జిల్లా మండల పరిధిలో రూరల్ మెడికల్, ప్రైవేటు మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుల సమస్యలను తనవంతుగా కృషి చేస్తానని, నూతన సంఘం అధ్యక్షుడు ఎ శ్రీరాములు అన్నారు. ఆదివారం ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ఎన్నికలు జరిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ...... స్థానికంగా ఆనారోగ్యానికి గురైన రోగులను రక్షించి చికిత్స అందించి ప్రాణాలను కాపాడుతున్న ఆర్ ఎంపిల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్షకాలం ప్రజలు జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు నాగభూష ణం, సైదులు, నాగేశ్వర్రావు, గురుస్వామి, కనకరత్నం, వెంకట్, నరేష్, సందీప్, అర్జున్, ఎల్లయ్యలు ఎన్నిక కావడం జరిగింది.

# అమరుల యాదిలో



**సూర్యాపేట టౌన్ జూల 30 మనం న్యూస్ః** ఆగస్టు 2 (బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి) నుండి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్ర అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని, ఈ యాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు ఆదివారం గోడ పోస్టర్‌ను స్థానిక మల్లు వెంకట నరసింహరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు ఎలుగురి గోవింద్, మడ్డి అంజిబాబు, నాగేశ్, అన్నపూర్ణ, నాగమల్లయ్య, వెంకన్న, కృష్ణ, ఇస్తారి, శ్రీనివాస్, సైదమ్మ తదితరులు పాల్గోన్నారు.

# 104వ మన్‌కీ బాత్



**సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్ః** పట్టణంలోని 19వ వార్డులో ఆదివారం బిజెపి జిల్లా కార్యదర్శి ఆకారపు పరిపూర్ణ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 104వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మన్‌కీబాత్ ప్రసంగాన్ని వీక్షించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు పాల్గోన్నారు. ఆయనతో పాటుగా కార్యక్రమాన్ని వీక్షించినవారిలో బిజెపి నాయకులు ఎండి అబిద్, పల్స మల్సూర్, సుశీందర్‌రెడ్డి, కృష్ణ, కొప్పుల క్రాంతి, గోపి, శ్రీనివాస్, ప్రవీణ్, సాయి, రాములు, వెంకన్న, నరసింహా, నాగచారి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తిరుమలగిరి జూలై 30 మనం న్యూస్ః** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సం. బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధనలు నెర్పిన గురువులను సత్కరించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గత జ్ఞపకాలను నెమరువేసుకుంటు ఒకరినోకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకుంటు సరదగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఏడుదోడ్ల మధుసుదన్‌రెడ్డి, శ్రీను, యాదగిరి, పులిమామిడి మల్లేష్, వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, రమేష్, సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.



# సోయం బాపురావు ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**-తెలంగాణలో మణిపూర్ లాంటి కుట్రలు**
**-గిరిజనులు బిజెపిని బహిష్కరించాలి**
**-తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్**



**అడవిదేవులపల్లి, జులై 30, (మనం న్యూస్ ):** తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని, మణిపూర్ మారణహోమం లాగానే ఆందోళన చేస్తామని ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి సభ్యులు సోయం బాపురావు ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అతని ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలనీ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ .రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్దిపొందేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. బీజేపి పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని ఆరోపించారు. ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హోమంపై స్పందిస్తుంటే సోయం బాపు రావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హోమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు . గిరిజన తెగల ప్రజలపై దాడులు,హత్యలు,మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలకు పాల్పడుతుంటే కనీసం ఖండించ కూడా మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా సోయం బాపురావు మారాడని విమర్శించారు. ఒకవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులకు భంగం కలిగే విధంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు నిన్న పార్లంట్ లో చట్టం చేస్తే కనీసం పార్లమెంట్లో వ్యతిరేకించలేదని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై గిరిజనులు పోరాడకుండా పక్కదారి పట్టించాలానే ఉద్దేశంతోనే బిజెపి పార్టీ ఇటువంటి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు.లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి 45 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యుల సంతకాలతో మెమరాండం ఇచ్చారని, ఇప్పుడు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా,గిరిజన వ్యవారాల శాఖ మంత్రులకు మెమొరాండం ఇచ్చారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీ గిరిజనులను తొలగించడం సాధ్యం కాదని సోయం బాపురావు కు తెలిసినా ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే బిజెపి నాటకం ఆడుతోందని అన్నారు. సోయం బాపురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాపురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరుగుతే అందుకు బిజెపి పార్టీనే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. సోయం బాపు రావు సభ్యత్వాన్ని రద్దు చేయాలని గిరిజన తెగల మధ్య ఘర్షణలను ఆపాలని బిజెపి చేస్తున్న కుట్లను ప్రజలు వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హన్మంతు నాయక్,రాంబాబు, కోటినాయక్ ,పాచ్య నాయక్ ,రామాంజనేయులు, సేవ్య నాయక్,రవి నాయక్, పాల్గొన్నారు.

# బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలకు రక్షణ లేదు...

**మణిపూర్ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి...**
**-బట్టుపల్లి అనురాధ (ఐద్వా జిల్లా కార్యదర్శి)**



**భువనగిరి, జూలై 30(మనం న్యూస్):** మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మహిళల మీద దాడిని చూస్తుంటే దేశంలో మహిళలకు రక్షణ లేదు అని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మణిపూర్ అల్లర్లపై నోరు విప్పి సమాధానం చెప్పాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, పిడబ్ల్యుఓ జిల్లా కార్యదర్శి ఆర్ సీతా, వైయస్సార్సీపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ణం పద్మ డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్లపై స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు వక్తలుగా మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగినటువంటి సంఘటన మణిపూర్ రాష్ట్రానికే కాకుండా భారతదేశంలో ఉన్న మహిళా సమాజం మొత్తం కించపరచబడిందని అక్కడ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కనీసం స్పందన లేకుండా దేశ ప్రధాని మణిపూర్ లో జరిగిన సంఘటన పై మాట్లాడకుండా మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అత్యధికంగా మహిళల మీద దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు అధికంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు మనువాదాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తూ ప్రజల హక్కుల మీద దాడులు చేస్తున్నారని మణిపూర్ సంఘటన జరిగి నేటికీ 80 రోజులు గడుస్తున్నా దేశ ప్రధాని నోరు విప్పకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. అదేవిధంగా దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే చర్య మణిపూర్లో జరిగిందని దీనికి మేధావులు ప్రజాతంత్ర వాదులు ముక్తకంఠంతో ఎదిరించాలని వారు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు జరుగుతున్న అక్కడ ఉన్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 4న జరిగే మణిపూర్ సంఘటనపై భారీ ర్యాలీని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు వీరితో పాటు డిటిఎఫ్ నాయకులు డి బాల నరసయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఎన్ పి ఆర్ డి జిల్లా కన్వీనర్ కే లలిత, సిపిఐ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఏ పుష్ప, జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు ఎండి అత్తర్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, జి శ్రీనివాసచార్యులు, పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, రాంబాయి, బండారు రవివర్ధన్, గోవింద్, నాగమణి, అమీద్, గడ్డం వెంకటేష్, ముత్యాలు, వివేకానంద, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం:డాక్టర్ అంజి యాదవ్

- **హామీలు నెరవేర్చని ప్రభుత్వం తప్పని ఓటమి**
- **గణపవరం వాగుపై తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**
- **మునగాల మండలంలో డబల్ బెడ్ రూములు నిర్మించడంలో పూర్తిగా విఫలం చెందిన ప్రభుత్వం**
- **రెండో విడత గొర్రెల పంపిణీ మాటలకే పరిమితండాక్టర్ అంజి యాదవ్**

**కోదాడ,జులై 30మనం న్యూస్:** ప్రజా సంక్షేమాన్ని విస్మరించి వారి సంక్షేమంమే దయంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. ఆదివారం 13వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలోని మునగాల,కొక్కిరేణి,తిమ్మారెడ్డి గూడెం,గనపవరం,నారాయణగూడెం,కృష్ణానగర్ గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కనీస అవసరాలను తీర్చడంలో విఫలం చెందిన రాష్ట్ర ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మించడంలో ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా విఫలం చెందారని వర్షాల సమయంలో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న పట్టించుకోవడంలేదని పలువురు వాపోయారని అన్నారు. మునగాల మండలంలో ఇప్పటికీ ఇల్లు లేక గుడిసెల్లో జీవనం సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇవ్వడంలో మండలానికి చవితి తల్లి ప్రేమ చూపించిందని ఎద్దేవ చేశారు. గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇల్లులు మంజూరు చేయాలని అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ అని మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని ఈ మోసపు మాటలను బీసీలు నమ్మొద్దని అన్నారు. హామీలు నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలలో నన్ను ఆదరించి గెలిపించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్,కతిమాల వెంకన్న, మాలోవత్ బాలు,బండి గోపి,జగ్య, బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,స్రవంతి,బాలిలక్ష్మి,సునీత,రమణి,నవీన్,అభినవ్,పవ [illegible] తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా నాణ్యమండలి కళాకారుడు పగిడిమర్రి రాజుకు పలువురు నివాళులు



**జాజిరెడ్డిగూడెం, జూలై30(మనం న్యూస్):** ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారుడు పగిడిమర్రి రాజు ఆకాల మరణం చెందడంతో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ రూ. 10వేలు, సూర్యాపేట జడ్పీటీసీ జీడి బిక్షం రూ. 5వేలు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

# గడ్డి మందు తాగి యువకుడు మృతి



**మాడుగుల పెల్లి జూలై 30 ( మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కన్నేకల్ గ్రామానికి చెందిన ఇరుగంటి రమేష్ భార్యా భర్తలు వివాదం తలెత్తడంతో భర్త తగడ్డి మందు తాగి చనిపోవడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే తేదీ 29.07.2023 రోజు కన్నెకల్ గ్రామానికి చెందిన ఇరుగంటి. రమేష్ బిక్షం, వయసు :26, వృత్తి. కూలీ, ఇంట్లో భార్య తో గొడవ పెట్టుకొని తాను జీతం చేస్తున్నా జొన్నున గడ్ల గూడెం . బంగారు రెడ్డి యెక్క చెలకలోకి వెళ్లి క్షణిక ఆవేశం లో గడ్డి మందు తాగి అక్కడే పడిపోగా కన్నేకల్ గ్రామానికి చెందిన గంటకంప మహేష్, జొన్న గడ్లగూడెం లో బంగారు రెడ్డి పక్క భూమి కవులు వ్యవసాయం చేస్తున్నాడు. గడ్డి మందు తాగి కింద పడి ఉన్న రమేష్ ని చూసి తన ఇంటికి తీసుకురాగా వెంటనే 108 అంబులెన్సు ద్వారా నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా, అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగింది, చికిత్స పొందుతూ ఆదివారం రోజు ఉదయం 07.00 గంటలకు చనిపోయారు. అని మృతుడి భార్య ఇరుగంటి. దివ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు.

# సినారే జయంతి వేడుకలు




**సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ కేంద్రంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషన్ డా. సి నారాయణరెడ్డి 92వ జయంతి, సంగీత విభావరిని వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిసిఎంఎస్ చైర్మన్ వట్టెజానయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సినారే తెలుగు భాషా, యాస, ప్రాసలను ప్రయోగించి ప్రపంచప్రఖ్యాతి గడించారని పేర్కొన్నారు. ఆయన రచనల ద్వారా ఎంతో అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధాకృష్ణ, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకు పేదరికం అడ్డు కాదు

**– జీజే మురళి రిటైర్డ్ డిఐజి**



**నాగార్జునసాగర్ జులై 30 మనం న్యూస్ :** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బందారు కొండ ప్రతాప్( లేట్) రిటైర్డ్ ఈఈ మొదటి వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన డీఐజీ రిటైర్డ్ జి జే మురళి.తాను చదువుకున్న పాఠశాల మరియు కళాశాల నుండి ఉన్నత శిఖరాల వైపు అధిగమిస్తూ ఐఐటీ ఖరగ్పూర్ నందు సీటు సంపాదించిన బాలచందర్ వారి కుటుంబ సభ్యులను సన్మానించి ,మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవడానికి పేదరికం అనేది అడ్డు కాదని అందుకు ఉదాహరణ బాలచందర్ కుటుంబం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో (లేట్ )బందారు కొండ ప్రతాప్ ఈఈ రిటైర్డ్ మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నవారు.డిఐజి రిటైర్డ్ జీజే. మురళి, బీసీ సంక్షేమ సంఘం సాగర్ నియోజకవర్గం కార్యదర్శి రాదాసు, సి.ఈ ట్రాన్స్కో బత్తుల రామయ్య జి పురుషోత్తం, ప్రసాదు, ఎస్.పురుషోత్తం, ఈ ఈ కృష్ణ కుమార్, ఇస్మాయిల్, యాదగిరి, ప్రిన్సిపల్ దార పాండయ్య, చింతపల్లి వెంకటయ్య, బంగారు ఉపేంద్ర చారి, శ్రీదేవి, అనసూయ,మానస, యాదగిరి, విద్యార్థి ఎం బాలచందర్ పాల్గొన్నారు

## పలువురు నాయకుల పరామర్శ



**వేములపల్లి జులై 30 ( మనం న్యూస్ ):** మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు చల్లబట్ల చైతన్యమామగారైన చల్లబట్ల లక్ష్మారెడ్డి శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం విషయం తెలిసిన పలు పార్టీలకు చెందిన నాయకులతోపాటు బారాస ఎమ్మెల్యే భాస్కర్ రావు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మృతునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పుట్టల సునీత, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రొండి శీను, మాలి కాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రాయిపల్లికుంటలో ఘనంగా పోచ్చమ్మ పండుగ వేడుకలు



**బీబీనగర్: జులై 30(మనం న్యూస్):** మండల కేంద్రం పరిధిలోని ఇస్రాయిపల్లి కుంటలో ఆదివారం పోచ్చమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డిలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక వార్డు సభ్యులు స్థానిక వార్డు సభ్యులు నెల్లుట్ల ప్రశాంతి శ్రీశైలం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి బొక్క జైపాల్ రెడ్డి తన వంతు సహాయంగా రూ. 10వేల నగదును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దస్తగిరి, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రవాస్, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, అంజి, లింగేష్, రవి, బద్దం శేఖర్ రెడ్డి, జక్కి నగేష్, స్థానికులు నెల్లుట్ల సుధాకర్, రాజు, బాలరాజు, శ్రీశైలం, బాలకృష్ణ, ధర్మేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వేత్త ఫ్లోర్ లీడర్ బిఎల్ఆర్



## ను సన్మానించిన పుల్లెంల సతీష్

**మాడుగులపల్లి జులై 30 ( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండల కేంద్రం లో సామాజిక వేత్త మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మా రెడ్డి వచ్చిన సందర్భంగా టీబీఆర్ఎస్ జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ బి ఎల్ ఆర్ ని శాలువతో సత్కరించారు అనంతరం అయన చేస్తున్న సేవలు ఈశ్వరబంధం ,కల్యాణమస్తు మరియు కరోనా సమయంలో చేసినకరోనా కిట్ అయన సేవలు మరువలేము అని తెలిపారు. ఈ కార్యకలంలో వేములపల్లి నాయకులు

## మంగళ్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లా భవాని(తీజ్)పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజలందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,జులై 30మనం న్యూస్:** గిరిజనులు సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సీతల భవాని పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కోదాడ మండలం మంగళ్ తండాలో గిరిజనుల ఆరాధ్యదైవం సీతలభవాని పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గిరిజనులు పంటలు పుష్కలంగా పండాలని, పశు సంపద పెరగాలని, అటవీ సంపద పెరగాలని,ఎవరూ రోగాల బారిన పడకుండా అందరూ బాగుండాలని జరుపుకునే ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చే తల్లి సీతాల దేవి పండుగను ప్రతియేట ఐక్యమత్యంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మంచి పంటలు పండి రైతులకు మంచి దిగుబడి వచ్చే విధంగా అమ్మవారిని కోరుకుంటామన్నారు .రిజన వేషధారణలతో మహిళలు పాటలు పాడుతూ నృత్యములుచేస్తూ, పురుషులు డప్పు చప్పులు చేస్తూ మొలకెత్తిన వరి నార్లను నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా వెళ్లి దేవతలకు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంపటి మధుసూదన్,గ్రామ సర్పంచ్ రామావత్ పద్మ జబ్బార్,ఉప సర్పంచ్ వాసు,గ్రామ పాలకవర్గ సభ్యులు సావిత్రి,నాగ,లచ్చు,యువత అధ్యక్షులు సింహాద్రి,వీరయ్య, గ్రామ పెద్దకాపు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం




**నకిరేకల్,జులై 30,(మనం న్యూస్):**నకిరేకల్ పట్టణం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నకిరేకల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పందిరి యాదమ్మ దశదిన కర్మకు హాజరై,వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 06వ వార్డు కి చెందిన సున్నం మధుని పరామర్శించి,ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## మణిపూర్ రాష్ట్ర హింసకాండ పై శాంతియుత ర్యాలీ

**వేములపల్లి జులై 30 ( మనం న్యూస్):** మణిపూర్ రాష్ట్రంలో గత రెండు మాసాలకు పైగా కుకీ తెగకు చెందిన క్రైస్తవులపై దాడులు జరిపి హింసకాండ కు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసి నిర్బంధించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకాండపై శాంతియుత ర్యాలీ నిర్వహించగా ఆమె ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంలో అన్ని మతాల వారికి సమాన అవకాశాలు కల్పించినప్పటికీ ఇటీవల భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రైస్తవ మైనార్టీ సోదరులపై దాడులు పెరిగాయని, మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఆమె దుయ్యబట్టారు.రాబోయే రోజుల్లో భాజపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని ఆమె జోష్యం చెప్పారు. అనంతరం సి బి సి సంఘ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతా రెడ్డి, బారాస మండల నాయకులు పుట్టల భాస్కర్, పౌల్, ఏబీఆర్ యూత్ అధ్యక్షుడు పుట్టల అనిల్, బి .ఎస్.పి మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు పుట్టల దినేష్, సి బి సి ఉపాధ్యక్షుడు పుట్టల ఇమ్మానియేల్, కార్యదర్శి జాన్ ఇజ్రాయిల్, కోశాధికారి సాల్మన్ రాజ్, ఉప కార్యదర్శి జోసెఫ్ డేనియల్, సండే స్కూల్ సూపరింటెండెంట్ పుట్టల విజయ ప్రేమ్ కుమార్, వైస్ సూపరింటెండెంట్ కోటేష్ ఫ్రాంక్లి, క్వాయర్ డైరెక్టర్ సరిత రవి, కవిత, నిర్మల, శైలజ, రాధిక, సువార్త, వజ్రమ్మ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



## గోండు బిడ్డల హక్కుల సాధనలో విఫలమైన సోయం బాపురావు



**అడవిదేవులపల్లి, జులై 29, (మనం న్యూస్ ):**ఎన్నికల్లో గెలిచి ఐదు సంవత్సరాలు గడుస్తున్న అతన్ని నమ్ముకున్న వర్గానికి చెందిన గోండు బిడ్డల హక్కుల సాధన కల్పనలో విఫలమైన ఎంపీ సోయం బాపూరావు వారికోసం ఏమి చేయలేదని, తిరిగి ఆ ప్రజలు ఎక్కడ ఒడిస్తారో అని భయంతో ఎన్నికల ముందు అన్నదమ్ముల ఉన్న లంబాడీ-ఆదివాసీ బిడ్డల మధ్య చిచ్చురేపి తిరిగి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని జిల్లా గిరిజన యువనేత కొర్ర అశోక్ నాయక్ అన్నారు.శనివారం మండలపరిధిలోని జిలకరకుంటతండ గ్రామపంచాయతీ లో అయన మాట్లాడుతూ పార్టీ నుండి పోటీచేసిన తమ బిడ్డగా పార్టీలకతీతంగా గెలిపించి గోండు బిడ్డలు పార్లమెంట్ కి పంపితే బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న వారి కోసం ప్రత్యేక పథకాలు తీసుకురాక పోవడం సిగ్గుచేటు అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతానన్న భయంతో ఎన్నికల ముందు తిరిగి అకస్మాత్తుగా జాతి మీద ప్రేమ చూపుతున్నారని అన్నారు.ఇలాంటి చిల్లరమల్లారా రాజకీయాలు మీ బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో నడుస్తాయి కాని తెలంగాణలో నడవదని హెచ్చరించారు .తెలంగాణ లంబాడీ బిడ్డలు చైతన్యవంతులని తెలిపారు.